
Read India
An Imprint of Pratham Books



# చిన్నారి సాలీడు

హర్మిందర్ ఓహరీ

RGF Pratham
SERIES

Original Story (*English*)
Spincy Spider by Herminder Ohri
© Rajiv Gandhi Foundation-Pratham Books, 2004

First Telugu Edition: 2010

Illustrations: Herminder Ohri
Design: Moonis Ijlal
Telugu Translation: Radha Viswanath



ISBN: 81-8263-676-0

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross, OMBR Layout,
Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925 / 42052574



Regional Office:
New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by:
Pratham Books, New Delhi

Printed by:
Pentaplus Printers Pvt. Ltd., Bangalore


Published by:
Pratham Books
www.prathambooks.org





Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# చిన్నారి సాలీడు



రచన, చిత్రలేఖనము
హర్మిందర్ ఓహరీ

తెలుగు అనువాదం
రాధా విశ్వనాథ్

అనగనగా ఒక అడవిలో ముళ్ళపొదల మధ్య ఒక చిన్న సాలీడు ఉండేది. దాని పేరు - చిన్నారి సాలీడు. దాని ముత్తాతగారి ముత్తాత యొక్క తాత మీద "చిన్న- పెద్ద సాలీడు" అనే పాట వ్రాయబడింది. ఒకసారి మాటల్లో ఈ మాట చిన్నారి సాలీడు, పిడకల గూడులో ఉండే తన స్నేహితులు అటుకు, మటుకులతో అంది.





అటుకు, మటుకుల కుటుంబంలో ఎవరూ పేరున్న వాళ్ళుకారు. పిడకల గూడులో ఉండే సాళీళ్ళకు సమయం ఎక్కడుంటుంది, వేరే పనులు చెయ్యడానికి? అవి ప్రొద్దుటి నుంచి రాత్రి వరకు, తిండి సరుకులు ప్రోగుచెయ్యడం, ఇంటి పనులు చెయ్యడంలోనే తలమునకలయి ఉంటాయి. పని చేస్తుండగా ఎక్కడైనా దెబ్బ తగులుతుందేమోనని పైనించి భయం.







చిన్నారి సాలీడు కేం పని ఉంది! దానికి రెండే పనులు. తన ఇంటి కోసం గూడు తయారు చెయ్యడం, ఆ గూడులో ఏ పురుగైనా పడుతుందా అని ఎదురు చూడటమూను. నిజానికి చిన్నారికి కూడా చాలా పేరు తెచ్చుకోవాలని ఉంది. కానీ ఎలాగో తెలియదు. అది అస్తమానం ఇదే విషయమే ఆలోచిస్తూ ఉంటుంది. ఒక రోజు అది ఒక కొమ్మ నుంచి రెండో కొమ్మకి, తరువాత మూడో కొమ్మ వరకు సాలెగూడు కట్టింది.






అలా కడుతూ కడుతూ అది పది కొమ్మల వరకు గూడు అల్లింది. అయినా కూడా దానికి పేరు రాలేదు. అది తన స్నేహితులందరినీ అడిగింది, ఎవరికీ పేరు తెచ్చుకోవడం ఎలాగో తెలియలేదు.



ఒకరోజు పొద్దున్నే, అటుకు, మటుకు, చిన్నారి ఇంటికి వచ్చాయి. వాళ్ళిద్దరు చిన్నారి కోసం ఒక ఈగను కూడా తీసుకువచ్చారు. అది చూసి చిన్నారి చాలా సంతోషించింది. అది తన చుట్టాలకి చాలా మర్యాదలు చేసింది. అప్పుడు వాళ్ళంతా మాట్లాడుకోవడం మొదలుపెట్టారు.


"చిన్నారీ! ఓ మాట చెప్పమా! పేరు రావడం అంటే మాకు తెలిసింది" అన్నారు అటుకు, మటుకు. చిన్నారికి చాలా సంతోషం వేసింది. ఎలా గెంతిందంటే చేతిలో ఉన్న ఈగ క్రింద పడుతూ - పడతూ ఆగింది. "చెప్పండి, చెప్పండి, ఎక్కడున్నాయి పేరు, ప్రఖ్యాతులు?" అని అడిగింది.






అటుకు చెప్పడం మొదలుపెట్టింది.
"నాకూ, మటుకుకి 'మోతీ' అనే చిలుక స్నేహితుడున్నాడు. వాడికి మాకు చాలా స్నేహం లేదు కానీ, వాడు చెట్టు మీద పళ్ళు తింటున్నప్పుడు, వాడు కొరికిన ముక్కలు మాకు దొరుకుతుంటాయి. అంచేత వాడు మా స్నేహితుడని అనవచ్చు."

అటుకు గొప్ప కబుర్లపోగు అని చిన్నారికి తెలుసు. అది మాట్లాడుతూ మాట్లాడుతూ ఎక్కడికో వెళ్ళిపోతాడు. తీరా ఏ విషయం మాట్లాడుతున్న విషయం మర్చిపోతాడు. అందుకని చిన్నారి అటుకుకి అసలు విషయం గుర్తుచేస్తూ అడిగింది. "ఇంతకీ మోతీ చిలుక పేరు ప్రఖ్యాతుల గురించి ఏం చెప్పింది?"



అటుకు అంది "ఆ! ఆ! ఆ మాటే చెప్తున్నాను. ఈ మోతీ చిలుక మనష్యులతో ఉంటుంది. వాళ్ళు ప్రసిద్ధులైన వ్యక్తుల గురించి మాట్లాడుతూ ఉంటారు."



"అందుకని మోతీ ఏమంటుందంటే, ఎవరూ, ఎప్పుడూ చెయ్యని పని నువ్వు చేస్తే పేరు వస్తుందని, అప్పుడందరికీ నీ పేరు తెలుస్తుంది, అప్పుడు నువ్వు ప్రసిద్ధుడవుతావు."

కానీ ఏం చెయ్యాలో చిన్నారికి అర్థం కావటం లేదు.
అటుకు అంది "నువ్వెందుకు బాధపడతావు? నువ్వు ప్రసిద్ధుడవే! నేను, మటుకు, మోతీ చిలుక, ఈ పొదల్లో ఉండే పురుగులు అందరికీ నీ పేరు తెలుసు."
చిన్నారి తన తల, కాళ్ళు అడ్డంగా ఊపుతూ "అలాగ కాదు, ఎవరూ నా మీద పాటలేం రాయలేదు కదా!" అంది.






అటుకు, మటుకు మాట్లాడకుండా అక్కడి నుంచి వెళ్ళిపోయారు. వాళ్ళ స్నేహితుడు ప్రసిద్ధుడవ్వడానికి వాళ్ళేమి సహాయం చెయ్యలేకపోయారు. చిన్నారి కూర్చుని ఆలోచించడం మొదలెట్టింది. ఇంతవరకు ఏ సాలీడులూ చెయ్యని పని ఏమిటి చెయ్యాలా అని ఆలోచిస్తోంది.

అది అనుకుంది, తను మంచి గూడు కడుతుందని, కానీ అలా అన్ని సాలీడులూ కడతాయి.

మిగతా సాలీళ్ళు చెయ్యలేనిది, తను చేయగలిగింది ఏమీ తోచలేదు.

ఇలా చాలా రోజులు గడిచిపోయాయి. చిన్నారికి పేరు ప్రఖ్యాతులు రాలేదు.







ఒకరోజు చిన్నారి తన గూట్లో కూర్చుని ఉంది. ఇంతలో అటుకు అరుపులు వినబడ్డాయి. "చిన్నారీ, రక్షించు, మటుకుకి దెబ్బతగిలింది, రక్షించు, రక్షించు" అంటూ అరుస్తోంది. వెంటనే చిన్నారి గబగబా పరిగెత్తింది. చూసేసరికి ఏముంది! ఒక పెద్దరాయి మటుకు మీద పడింది, దాని క్రింద నుంచి మటుకు ఎలాగో బయటికయితే వచ్చింది, కానీ పాపం, దాని కాళ్ళు విరిగిపోయాయి. దానికి నడుం మీద కూడా దెబ్బ తగిలింది. అది పాపం! తిరగల పడిపోయింది. అటుకు, ఆ పిడుకల గూట్లో వున్న మిగతా సాలీడులు మటుకు చుట్టూ పరుగులెడుతున్నాయి.



చిన్నారి అంది "అటుకు, త్వరగా వెళ్ళి ఒక చిన్న ఆకు పట్టుకురా" వెంటనే అటుకు ఆకు పట్టుకొచ్చింది.

చీకటి పడుతుంది. సాలీళ్ళకి చీకటిలో సరిగ్గా కనపడదు. అందుకని అటుకు, తన దూరపు బంధువైన జుగ్ను అనే మిణుగురు పురుగుని పిలిచి అక్కడ వెలుతురు వచ్చేలా చేసింది. అప్పుడు చిన్నారి ఏం చేసింది? ఆ ఆకు ఈనెని మటుకు విరిగిన కాళ్ళ దగ్గరగా పెట్టి నాలుగు వైపులా ఆకులు కప్పేసింది, అప్పుడు తను దారం తియ్యడం మొదలెట్టింది. అలాగ చక్కగ సాలీడు తీగలతో చక్కటి పట్టీ అల్లేసింది.



ఆ తరువాత మటుకు నడుం మీద కూడా ఆకు పెట్టి దాని మీద కూడా తన దారాలు అల్లి పట్టీ కట్టింది చిన్నారి. దాంతో మటుకుకి చాలా సుఖంగా ఉంది. అప్పుడు ఆ గూడులోని మిగతా సాలీళ్ళంతా కలిసి, మటుకుని ఇంటిలోనికి తీసుకెళ్ళాయి.


చిన్నారి చాలా అలిసిపోయింది. కానీ దానికి చాలా సంతోషంగా ఉంది. అది తన స్నేహితుని ప్రాణం కాపాడగలిగింది.

చిన్నారి తన ఇంటికి బయల్దేరింది. తీరా చూస్తే ఆ పిడకల గూడులో ఉండే, చిన్న, పెద్ద సాలీళ్ళన్నీ దాని వెనకాలే నడుస్తున్నాయి. బోలెడు మిణుగురు పురుగులు వెలుతురుతో దారి చూపిస్తూ చిన్నారి ముందు ఎగురుతున్నాయి.





మోతీ చిలుక వ్రాసిన ఒక పాట అవన్నీ పాడుతున్నాయి.
మా ప్రియమైన సాలీడు చిన్నారి, దాని మనసెంత పెద్దదో బంగారి,
తన అందాల దారాల వలతో, కడుతుంది పట్టీలు కాళ్ళకి,
మా చిన్నారి చాలా పెద్దది, మా చిన్నారి ఎంతో మంచిది.
కొంచెం రోజుల్లోనే చిన్నారి పేరు అడివంతా మార్మోగిపోయింది.
ప్రతీ సాయంత్రం మిణుగురు పురుగులు, ఆ ముళ్ళకంపల చుట్టూ
తిరుగుతున్నప్పుడు, చిన్నారి గురించి పాట పాడుతుండేవి.
ఎప్పుడైనా మీరు అడవికి వెళ్తే ఆ పాట మీకూ వినబడుతుంది.
చిన్నారి ఏమనుకుంటోంది?
పేరు, ప్రఖ్యాతులు వచ్చాక ఇప్పుడు చిన్నారి చాలా సంతోషంగా
ఉంది, కానీ ఇప్పుడు చిన్నారి ఏమంటుందో తెలుసా?
“నాకిప్పుడు ఎక్కువ సంతోషం ఎందుకంటే నా స్నేహితులు
ఎవరికి ఏ అవసరం వచ్చినా నా పేరు పిలుస్తారు”



అడవిలోని ముళ్ళపొదల్లో చిన్నారి సాలీడు ఉండేది, దానికి ప్రపంచంలో కల్లా పేరు తెచ్చుకోవాలని కోరిక, చిన్నారి, దాని స్నేహితులు వీళ్ళందరి చక్కటి కథే "చిన్నారి సాలీడు"

ఈ క్రమణికలో ఇతర పుస్తకాలు:
మన అందాల ప్రపంచం ● ఒక పెద్ద సమస్య ● రోన్డూ - ముక్కీ ● నౌకా విహారం

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి **www.prathambooks.org**

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

**PRATHAM BOOKS**

అతి తక్కువ ధరలలో అత్యంత విలువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

ISBN 81-8263-676-0

Age Group: 7-10 years
Chinnari Saleedu (Telugu)
MRP: Rs. 20.00